

# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY NEWS PAPER



ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారంవారం, జులై 30, 2024 పేజీలు : 4 వెల : రూ.3


## కేజీబీవీని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



## శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి



## భూమి, ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యం కోసం పోరాడుదాం...!



**ఖమ్మంబ్యూరో, జులై29 (తెలంగాణకెరటం) :** భూమి, ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యం కొరకు పోరాలడాలని, భూస్వామ్య విధానం రద్దు, దున్నే వాడికే భూమి దక్కాలి అనే డిమాండ్స్ తో యు.సి.సి ఆర్.ఐ – ఎంఎల్ గ్రామీణ పేదల సంఘం ఏర్పాటు వాదులు కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వర రావు,తరిమేల నాగిరెడ్డి ల సంస్మరణ సభ ఘనంగా ఖమ్మం భక్త రామదాసు కళా క్షేత్రం లో జరిగింది. ఈ సభకు హాజరు అయిన నాయకులు (డి.వి, టి.యన్) ల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించి సభను ప్రారంభించారు. భారత దేశంలో విప్లవ ప్రజా ఉద్యమాల ద్వారా ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారమవు తాయని అన్నారు. ఈ ప్రజా ఉద్యమంలో ప్రజలందరూ పాల్గొని భారత విప్లమ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# నిరుపేద కుటుంబానికి 50 కేజీల బియ్యం, పదివేల రూపాయలు సహాయం



ఖమ్మంబ్యూరో, జులై29 (తెలంగాణకెరటం) : సఖి జాతీయ మహిళా మండలి 52వ డివిజన్లో నివాస ముంటున్న కర్లపూడి గురువమ్మ అకాల మరణం చెందినారు. వారి కుమార్తెలు భూలక్ష్మి, పద్మ, సీతమ్మ ఉన్నారు. వారు నిరుపేదలు వారికి కుమారులు లేరు 52వ డివిజన్ కు చెందిన మన నేషనల్ జాయింట్ సెక్రటరీ సీతక్క ఈ సమస్యను సఖీ జాతీయ మహిళా మండలి దృష్టికి తీసుకురావడం జరిగినది. సఖిజాతీయ మహిళా మండలి వారికి ఈరోజు 50 కేజీల బియ్యంతో పాటు కర్మకాండలకు అయ్యే ఖర్చును మొత్తం సఖి జాతీయ మహిళా మండలి భరిస్తుందని పౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు. ఇటీవల కాలంలో సఖిజాతీయ మహిళా మండలి ఖమ్మంలో 55 కుటుంబాలకు సేవా కార్యక్రమాలు చేసిందని తెలియజేశారు. సఖి జాతీయ మహిళా మండలి దేశంలో 500 కు పైబడి సేవా కార్యక్రమాలు చేసినదని, భవిష్యత్తులో ఇంకా సేవా కార్యక్రమాలు చేస్తుందని నరాల సత్యనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ట్రెజరర్ రాయల సంధ్య, నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనిక గౌరీ, నేషనల్ జాయింట్ సెక్రటరీ నున్న కృష్ణ ప్రియా, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింధు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావ శాంతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పుచ్చకాయల ప్రమీల, డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల శాంతి, నేషనల్ కమిటీ మెంబర్ సిహెచ్ నాగమణి, ధనలక్ష్మి, శీలం మంగమ్మ, దాసు వినోద, బాణాల సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



# కేజీబీవీని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



ఖమ్మంబ్యూరో, జూలై 29 (తెలంగాణ కెరటం) : రఘునాధపాలెం, కామేపల్లి, సింగరేణి మండలాల్లో సోమవారం అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ పర్యటించి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయ ఆవరణ, లోపల పరిశీలించిన అదనపు కలెక్టర్, విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యాలయంలో తరగతుల నిర్వహణ, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ అందించారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజన, కాస్మెటిక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందిస్తున్న ఆహారం రుచిగా, శుభ్రంగా ఉంటుందా, కోడి గుడ్డు, పండ్లు వంటి పౌష్టికాహారం అందిస్తున్నారా వివరాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. కూరగాయల, ఇతర వంట సామాగ్రి నిల్వలపై అధికారులకు సూచనలు చేశారు. విద్యాలయాలలోని టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతాలను పరిశీలించారు. స్టోర్స్ లోని సరుకులను పరిశీలించారు. తాజా సరుకులను అందించాలని, హాస్టల్ లోపల, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అదనపు కలెక్టర్ అన్నారు. అనంతరం సింగరేణి, ముదిగొండ, రఘునాధపాలెం, నేలకొండపల్లి తహసీల్దార్ల కార్యాలయాలను తనిఖీ చేసి ధరణి దరఖాస్తుల పెండింగ్, పరిష్కార సమస్యలపై ఆరా తీశారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన తెలిపారు. రోజువారి లక్ష్యం పెట్టుకొని, దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన అయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు.

# శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి



ఖమ్మంబ్యూరో, జూలై 29 (తెలంగాణ కెరటం) : శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భారత ప్రభుత్వ సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీసెస్ అసిస్టెంట్ సెక్షన్ అధికారులకు ఫౌండేషన్ శిక్షణ కార్యక్రమంపై అదనపు కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ, మండల పరిషత్, పోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపాధి హామీ పనులు, మహిళా స్వయం సహాయక సంఘాలు, రైతు సహకార సంఘాల, దారిద్ర్య రేఖకు దిగువ నున్న కుటుంబాల కార్యకలాపాలపై క్షేత్ర స్థాయిలో స్టడీ కోసం షెడ్యూల్ రూపొందించినట్లు ఆయన అన్నారు. అసిస్టెంట్ సెక్షన్ అధికారులు5 గురు చొప్పున 5 బృందాలుగా చేసి, గ్రామాలను ఎంపిక చేసి, అధ్యయన ప్రయోజనం కోసం బృందాలను గ్రామాలకు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. గ్రామాల క్షేత్ర అధ్యయనాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రజల స్థితిగతులను మెరుగుపరిచే చర్యలు అధికారులు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, ఎంసీఆర్హెచ్ఆర్డీ జిల్లా ట్రైనింగ్ నోడల్ అధికారి ఆనంద్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మానవ అక్రమ రవాణా హేయమైన చర్య

**అందరం కలిసి కట్టుగా అక్రమ రవాణాను నిర్మూలిద్దాం**

**అడిషనల్ అండ్ అడ్మిన్ డీసీపీ నరేష్ కుమార్**

**మానవ అక్రమ రవాణాపై గోడ పత్రిక ఆవిష్కరణ**




**ఖమ్మంబ్యూరో, జూలై 29 (తెలంగాణ కెరటం) :** మానవ అక్రమ రవాణా హేయమైన చర్య అని దానిని అందరం కలిసి కట్టుగా నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అడిషనల్ అండ్ అడ్మిన్ డీసీపీ నరేష్ కుమార్ అన్నారు. మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం(జూలై 30)ను పురస్కరించుకుని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఏఐడీ) సంస్థ, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా రూపొందించిన గోడ పత్రికను డీసీపీ నరేష్ కుమార్ ఖమ్మం కమిషనరేట్ కార్యాలయంలోని తన చాంబర్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మానవ అక్రమ రవాణాపై ప్రతి సంవత్సరం జూలై 30న అవగాహన పెంచడానికి, అక్రమ రవాణా బాధితుల హక్కులను ప్రోత్సహించడానికి, రక్షించడానికి ఈలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. మానవ అక్రమ రవాణా, ఆధునిక బానిసత్వం, దోపిడీని నియంత్రించడానికి కృషిచేయాలని అన్నారు. వ్యక్తుల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యునైటెడ్ స్టేట్స్ యొక్క జాతీయ మానవ అక్రమ రవాణా అవగాహన దినోత్సవంను ప్రతి సంవత్సరం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అత్యవసర సమయాల్లో డయల్ 100, 1098, 112, 87126 56858 తదితర నెంబర్లకు ఫోన్ చేసి తక్షణ సహాయం పొందొచ్చని తెలిపారు. ఐక్యరాజ్యసమితి తీర్మానం ద్వారా వ్యక్తుల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రపంచ దినోత్సవం స్థాపించబడి 2014లో మొదటిసారిగా నిర్వహించబడిందని అన్నారు. మానవ అక్రమ రవాణాను అందరం కలిసి అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ యాంటీ హ్యూమన్ ట్రాకింగ్ యూనిట్ ఇంచార్జ్ సిఐ బాలాజీ, యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ డైరెక్టర్ పిఎస్ఎస్ హరి ప్రసాదరావు, కో–ఆర్డినేటర్స్ శ్రీనివాస్, రాజేష్, ఏ.హెచ్.టి.యు సభ్యులు నరసింహారావు, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

## రాయలకు అభినందనలు తెలిపిన కొమ్ము ప్రసాద్



**ఖమ్మంబ్యూరో, జులై29 (తెలంగాణకెరటం) :** రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా రాయల నాగేశ్వరరావు ఇటీవల బాధ్యతలు చేపట్టిన సందర్భంగా దళిత బహుజన నాయకుడు కొమ్ము ప్రసాద్ రాయలకు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఖమ్మంలో ప్రసాద్ రాయలను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

## భూమి, ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యం కోసం పోరాడుదాం

(మొదటిపేజీ తరువాయి)

గత బిఆర్ఎస్ పాలకులతో సమస్యలన్నీ పరిష్కారం అవుతాయి అనుకున్న పేదలకు ఎక్కడవేసిన గొంగడి అక్కడే ఆగిపోయిందని,10 ఏళ్లలో సాధించేందేమీ లేదన్నారు. కార్యక్రమానికి కామ్రేడ్ కల్తి ఎర్రబాబు యు.సి సి.ఆర్.ఐ పార్టీ నాయకులు అధ్యక్షత వహించగా ఈ సభలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ డా జతిన్ కుమార్ , గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటాద్రి, గ్రామీణ పేదల సంఘం నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.


# మత్స్యకారులకు నైపుణ్య అభివృద్ధి శిక్షణ






**కూసుమంచి, జులై29 (తెలంగాణ కెరటం) :** పాలేరు మత్స్య పరిశోధన స్థానం, పి.వి నరసింహారావు పశువైద్య విశ్వ విద్యాలయం వారి ఆధ్వర్యంలో, ప్రధాన మంత్రి మత్స్య సంపద యో జన వారి ఆర్థిక సహ కారంతో, నేషనల్ ఆగ్రో ఫౌం డేషన్, ఫిషరీస్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ సౌజన్యంతో 'ఫిషరీస్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ గవర్నింగ్ బాడీ సభ్యులకు సాంకేతిక శిక్షణ బదిలీ క్షేత్రస్థాయి సందర్శన' అంశంపై 3 రోజుల నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం మొదటి రోజు విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా, కోడేరు మండలం, నర్సాయిపల్లి, కొండ్రావుపల్లి, బావాయిపల్లి మరియు పాస్పుల గ్రామాలకు చెందిన నాలుగు సహకార సంఘాల నుంచి 20 మంది మత్స్య కారులు హాజర య్యారు. ఈరోజు కార్యక్రమా నికి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన డాక్టర్ జి. విద్యాసాగర్ రెడ్డి, ప్రొఫెసర్, స్కూల్ ఆఫ్ ఫిషరీస్, సెంచురియన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనే జ్మెంట్, ఆర్. సీతాపూర్, పరల కేముండి, గజపతి జిల్లా, ఒడిస్సా మాట్లాడుతూ...మత్స్య పరిశోధన స్థానం వారు కల్పిస్తున్న ఈ శిక్షణ కార్యక్ర మాన్ని తెలంగాణ రైతులందరూ సద్వినియోగపరుచుకుని భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రాన్ని ఆక్వా హబ్ కేంద్రంగా తీర్చిదిద్దడంలో సహకరించగలరని తెలిపారు. డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త హెడ్ మాట్లాడుతూ..."మత్సరంగంలో ప్రస్తుతం అవలంబిస్తున్న నూతన సాంకే తిక పరిజ్ఞానం క్షేత్రస్థాయి సందర్శన అను అంశంపై జరుగుతున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని మన తెలంగాణ మత్స్యకారు లందరూ సద్వినియోగ పరుచు కోగలరని కోరారు.

శ్రీ బి. రవీందర్ మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చేపల ఉత్పత్తి ప్రస్తుత స్థితిగతుల గురించి తెలంగాణ మత్స్య కారులకు సంక్షిప్తంగా వివరించారు. శ్రీ జి. చాముండే శ్వరి ఫిసిరిస్ ఫీల్డ్ ఆఫీసర్, ఖమ్మం జిల్లా గారు క్షేత్రస్థాయిలో మత్స్యకారుల స్వహస్తాలతో చేపల వివిధ రకాలైన విలువ ఆధా రిత పదార్థాలను తయారు చేయించి చూపారు.



## ● రమణ గుట్ట.. ఆక్రమణల పుట్ట


# దర్జాగా కబ్జా!



### అక్రమ నిర్మాణాలకు అడ్డా

- రెవెన్యూ, పోలీసులు, కలెక్టర్ కు బాధితుల ఫిర్యాదు
- లభించని న్యాయం
- కొనసాగుతున్న కబ్జాదారుల ఆగడాలు
- వ్యవస్థలపై సడలుతున్న నమ్మకం
- ఆవేదన చెందుతున్న బాధితులు

**ఖమ్మం టౌన్, జూలై 29 (తెలంగాణ కెరటం):** ప్రభుత్వం రజబ్ అలీ నగర్ లోని రమణ గుట్ట ప్రాంతంలో 2024 లో ఇచ్చిన మా ప్లాట్లలో కొంతమంది వ్యక్తులు దౌర్జన్యంగా చొరబడి, ఇల్లు కట్టుకోవడానికి నిర్మించిన పిల్లర్లు, పునాదులను ప్రొక్లైన్లతో ధ్వంసం చేసి, అక్రమంగా ఇంటి నిర్మాణాలను ప్రారంభించారని బాధితులు వల్ల బోయిన లక్ష్మీ కాంత, ఆదేపు తిరుపమ్మ భర్త వీరయ్య, కొండపల్లి సర్వయ్య పేర్కొన్నారు. సోమవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక కార్యాలయంలో బాధితులు మాట్లాడారు. ఈ విషయంపై రెవెన్యూ అధి కారులైన ఎమ్మార్వో ఆర్డీవో, పోలీస్ అధి కారు లైనా సీఐ, పోలీస్ కమిషనర్ తోపాటు జిల్లా కలెక్టర్ సైతం ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇప్పటివరకు తమకు న్యాయం జరగలేదని, మరోవైపు తమ ప్లాట్లను కబ్జాలు చేసిన కబ్జా దారుల ఆగడాలు రోజురోజుకు శృతి మించి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంతమంది అధికారుల చుట్టూ తిరుగు తున్నపటికి కనుచూపులో న్యాయం జరిగే సూచనలు కనిపించక పోవడంతో తమ బాధను మీడియా ఎదుట చెప్పుకుంటు న్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్లాట్లు సర్వే నెంబరు 64లో ఉండగా కొరివి దయానంద్ కొరివి నవ్య కొరివి భాస్కర్ కొరవి ప్రేమ్ సుతారి నాగరాజు మొత్తం 10 మంది వ్యక్తులు ఇది 64 సర్వేనెంబర్ కాదు ఇది 60 సర్వే నెంబరు ఇది ప్రైవేటు ల్యాండ్ అంటూ మమ్ము లను బెదిరిస్తూ, మా ప్లాట్లను వారు ఆక్రమించు కున్నారని ఆరోపించారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో వీరి పేరు మీద ఫిర్యాదు చేశామని తెలిపారు. పోలీసు రెవెన్యూ అధికారులతో పాటు ఇతర సంబంధిత అధికారులకు కూడా తాము ఫిర్యాదు చేశామని బాధితులు ఆదేపు తిరుప్పమ్మ భర్త వీరయ్య, వల్ల బోయిన లక్ష్మి కాంత, కొండపల్లి సర్వయ్య తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తమ సమస్యపై దృష్టి సారించి, సదరు నిందితులను కఠినంగా శిక్షించి, మా



ప్లాట్లను మాకు అప్పగించడం తోపాటు నిందితుల నుండి రక్షణ కల్పించాలని కోరారు. ఇవేమీ చేయని పక్షంలో తాము చేపట్టే అవాంఛనీయ చర్యకు ఉన్నతాధి కారులతోపాటు నిందితులు కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందని ప్రకటించారు.





## బాధితులకు ఎస్పీ భరోసా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, జులై29 (తెలంగాణ కెరటం):** గ్రీవెన్స్ డేలో భాగంగా సోమవారం ఎస్పీ కార్యాలయానికి వివిధ రకాల సమస్యలతో వచ్చిన భాదితుల సమస్యలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అడిగి తెలుసుకున్నారు. అట్టి సమస్యల సత్వర పరి ష్కారానికి సంబంధిత అధికారులు విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. ఈ రోజు ఇట్టి కార్యక్రమంలో మొత్తం 5 గురు బాధి తులు ఎస్పీని స్వయంగా కలిసి తమ సమస్యలను తెలుపుకున్నారు. ఇందులో ముగ్గురు భాధితులు త మ భూమిని వేరే వ్యక్తులు ఆక్రమించారని తమకు న్యాయం చేయాలని కోరారు.ఒక మహిళ తన భర్త బాగా తాగి వచ్చి ఇంట్లో అందరిపై దాడి చేస్తున్నా డని, పోలీసు స్టేషన్లో కేసు పెట్టినా పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. ఒక వ్యక్తికి ఎక్కువ మొ త్తంలో బంగారాన్ని తక్కువ రేటుకి ఇస్తానని మా యమాటలు చెప్పి డబ్బులు తీసుకుని నకిలీ బంగా రం ఇచ్చి చీటింగ్ చేసాడని ఫిర్యాదు చేశారు. ఈ ఐదుగురు బాధితులు విషయంలో వెంటనే విచార ణ చేపట్టి భాధితులకు న్యాయం చేకూర్చాలని సంభంధిత అధికారులకు ఎస్పీ ఆదేశించారు.

## ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలి



**కొత్తగూడెం, జులై29 (తెలంగాణ కెరటం):** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ కొత్తగూడెం టూ టౌన్ పోలీ స్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో నమోదైన పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాల ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేయా లని తెలిపారు. సామాన్య ప్రజానికానికి ఇబ్బందు లు కలిగే విధంగా ప్రవర్తించే ఆకతాయిల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ మద్యం సేవించి వాహనాలను నడిపే వాహనదారులపై చ ర్యలు తీసుకోవాలని తెలిపారు. బ్లూ కోల్ట్స్, పెట్రో లింగ్ వాహనాలతో నిత్యం రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం సిబ్బంది సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, టూటౌన్ సీఐ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.